క్లుప్తంగా

చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వెంకటాచలపతి


వెంకటాచలపతి

చౌటుప్పల్ : చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. మొత్తం 37 ఓట్లకుగాను 36 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణ కేంద్రానికి చెందిన బాల్యం వెంకటాచలపతి 25 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా రాపోలు వేణు, ప్రధానకార్యదర్శిగా పడమటి మహిపాల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా అల్లి స్వాతి, కోశాధికారిగా జెల్ల రమేష్, లైబ్రరీ కార్యదర్శిగా జక్కర్తి శేఖర్, క్రీడల కార్యదర్శిగా దేశబోయిన శ్రీశైలం, మహిళా ప్రతినిధిగా నకిరేకంటి జ్యోతి, కార్యవర్గ సభ్యులుగా ఎండీ.ఖయ్యూంపాష, పిల్లలమర్రి కిరణ్ ఎన్నికయ్యారు.

నేడు భువనగిరి బార్ అసోసియేషన్ ఎన్నికలు

భువనగిరిటౌన్ : భువనగిరి బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం జరగనున్నాయి. ఎన్నికల్లో 136 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పోలింగ్, సాయంత్రం 4 గంటల నుంచి ఓట్లు లెక్కించి ఆ ఆతరువాత ఫలితాలు ప్రకటించనున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల స్థానాలకు ఇద్దరు చొప్పున బరిలో ఉండగా ఆరు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. క్రీడల కార్యదర్శి పదవికి నామినేషన్లు రాలేదు. అధ్యక్ష స్థానానికి నిసంగి విద్యాసాగర్, వల్లందాసు వెంకటయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి స్థానానికి మేడ బోయిన యాదగిరి, బొల్లేపల్లి కుమార్ పోటీ పడుతున్నారు. ఉపాధ్యక్షురాలిగా రేణుక, కోశాధికారిగా ముద్దసాని చంద్రశేఖర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా సిహెచ్ ఐలయ్య, గ్రంథాలయ కార్యదర్శిగా సామ రాజేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యునిగా కె రాకేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బార్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి జిట్టా భాస్కర్ రెడ్డి తెలిపారు.

పీఎం నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం


నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణంలోని రామ్‌నగర్, ఎల్బీనగర్, ఇందిరానగర్ గ్రామాల్లోని రేషన్ దుకాణాల వద్ద గురువారం బీజేపీ ఆధ్వర్యంలో పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొర్ర రాకేష్, ఉదయగిరి విజయకుమార్, నల్లమాస వెంకటేశ్వర్లు, జనగాం నర్సింహాచారి, కోళ్ల భిక్షపతి, వల్లపు అశోక్, నామోజు రాజు , మంద శేఖర్ కందారి నాగరాజు, నాగు నరేష్, తుమ్మల నగేష్, గాయపాక పృథ్వీరాజ్, గాండ్ల విక్రం, గుణాల సాయి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలి

మోత్కూరు : ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రామకృష్ణ, డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద అన్నారు. మోత్కూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆస్పత్రి రికార్డులను పరిశీలించారు. సమావేశంలో డాక్టర్లు హేమంత్‌కుమార్, అమరావతి, హెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

మోత్కూరు : మోత్కూరు ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా ఎం.ఉపేందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మోత్కూరు తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన డి.రాంప్రసాద్ పదవీ విరమణ పొందడంతో ఆయన స్థానంలో అదే కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఉపేందర్‌ను ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా నియమిస్తూ కలెక్టర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని గోకారం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ వీరమళ్ల గణేష్ ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో రూ. 65 వేలు, లారీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో రూ.30 వేల ఆర్థికసాయం అందజేశారు. మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన మన్యం లింగయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. కాంగ్రెస్ నాయకులు వాకిటి అనంత రెడ్డి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లారీ యజమానులు బొద్దు బాలకృష్ణ, వీసం కృష్ణ, అంబాల నరేష్, హరీఫ్,ముగ్గు రాములు, బండిగారి వెంకటేశం, రాదారపు బిక్షపతి, కట్ట రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీకి నివాళి

మోత్కూరు : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ అభిమానులు బిల్లపాటి గోవర్ధన్‌రెడ్డి, మర్రి అనిల్‌కుమార్, జంగ శ్రీను, బుర్ర శ్రీను, చాతరాశి వెంకన్న, బయ్యని గిరి, అర్జున్, ఎండీ.నయీమ్ పాల్గొన్నారు.

ఆదమరిస్తే .. అంతే సంగతులు


గుండాల - రామారం గ్రామాల రహదారి వెంబడి ప్రమాదకరంగా ఉన్న వ్యవసాయ బావి

గుండాల : మండల కేంద్రం నుంచి రామారం గ్రామాల మధ్య గల బీటీ రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయ బావితో ప్రమాదం పొంచి ఉంది. చెట్ల పొదల మధ్య రోడ్డు పక్కనే ఉన్న బావి వద్ద ఎలాంటి రక్షణ గోడలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మూలమలుపు వద్ద వ్యవసాయ బావి ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు బీటీరోడ్డు వెంట ఉన్న బావులకు రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

అధికారి మారినా.. పేరు మారలే


రాజాపేట తహసీల్దార్ కార్యాలయ సమాచార బోర్డుపై మారని తహసీల్దార్ పేరు

రాజాపేట : మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో అధికారుల సమాచారం, ఫోన్ నంబర్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా సమాచార బోర్డు ఏర్పాటు చేశారు. అయితే కార్యాలయ అధికారులు మారినా సమాచార బోర్డులో అధికారుల పేర్లు మాత్రం మారడం లేదు. రాజాపేట తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన దామోదర్ ఇటీవల బదిలీపై వెళ్లారు. సీపీఎల్ఏ నుంచి బదిలీపై అనిత రాజాపేట తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆమె బాధ్యతలు చేపట్టి వారం రోజులు గడుస్తున్నా సమాచార బోర్డు ఇంకా బదిలీపై వెళ్లిన తహసీల్దార్ దామోదర్ పేరే ఉండడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు ప్రస్తుత అధికారి ఎవరో తెలియక ఆయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమాచార బోర్డులో అధికారి పేరు మార్చాలని పలువురు కోరుతున్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి

భువనగిరిటౌన్: ప్రధానోపాధ్యాయులు పాఠశాలలోని ఉపాధ్యాయులందరినీ సమన్వయం చేస్తూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని డీఈఓ సత్యనారాయణ కోరారు. ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు గురువారం పట్టణంలోని భగయత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్న త పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల , మదర్ థెరిస్సా ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల బోధనను పర్యవేక్షించాలని ప్రధానోపాధ్యాయులకు సూ చించారు. కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, కోర్స్ ఇన్‌చార్జ్ సత్యనారాయణ రెడ్డి, శివకుమార్, సత్యం పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి


భూదాన్‌పోచంపల్లి : సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణకేంద్రంలోని వినోబా భావే మందిరం వద్ద సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం పోచంపల్లి పట్టణంలోని 42 మందికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు ధర్మారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, సివిల్ సప్లయ్ జిల్లా అధికారిణి వనజాత, ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తడక వెంకటేశం, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు భారత లవకుమార్, పాక మల్లేశ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, గునిగంటి వెంకటేశ్, గ్యార సందీప్, మెరుగు శశికళ, ఏర్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వలిగొండ : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని రేషన్ దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ చేశారు. అంతకుముందు పలు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు, సుంకిశాల రోడ్డు పనులను, స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఓపెన్ జిమ్ము, టాయిలెట్లు, వంట గది, తాగు నీటి వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా అధికారులు వనజాత, హరికృష్ణ, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, జి రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు రాజయ్య, కుంభం విద్యాసాగర్ రెడ్డి, వెంకటపాపి రెడ్డి, మత్స్యగిరి ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, పాశం సత్తి రెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

భువనగిరిలో..

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని పలు వార్డులతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో గురువారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, మాజీ ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, నాయకులు మచ్చ నరసింహ, ఎడ్ల శ్రీనివాస్, కోట మహేందర్, చిన్నబత్తిని స్వరూప రాణి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని పలు గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో గురువారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాగినేపల్లి గ్రామంలో నిర్వహించిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోగ కల్పన వెంకటేష్, రామిడి జంగా రెడ్డి, శ్రీహరి, జయంత, భిక్షపతి, సత్తిరెడ్డి, అంజిరెడ్డి, యాదగిరి, సామ య్య, బాబుమియా, మంకయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

పేదలకు సన్నబియ్యం అందించడమే లక్ష్యం

అడ్డగూడూరు : పేదలకు సన్నబియ్యం అందించడమే లక్ష్యమని సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. మండలంలోని చిర్రగూడూరు, జానకీపురం గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి గురువారం డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఉపేదర్, రేషన్ డీలర్లు, జి.మంజుల, కె.రామలింగమ్మ, కాంగ్రెస్ నాయకులు తీగల గోవర్దన్ రెడ్డి, ననుబోతు సమ్మయ్య, అంబటి సమ్మయ్య, కోట విద్యాసాగర్ , భిక్షం,సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

పాలడుగులో..

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో గురువారం ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఎం.ఉపేందర్ లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేద ప్రజల కోసం సన్న బియ్యాన్ని ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దాసరి శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ కొంపెల్లి లలిత, మాజీ సర్పంచ్‌లు మర్రిపల్లి యాదయ్య, అంతటి నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, నాయకులు కొంపెల్లి ఘోరయ్య, నర్సింహ, వెంకట్‌రెడ్డి, ఎండీ.వహీద్, నామ్‌దేవ్, సాయిబాబా, బండ యాదగిరి, మహేష్, నరేష్ పాల్గొన్నారు.

తుప్రాన్‌పేటలో..

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని తుప్రాన్‌పేట రేషన్ దుకాణంలో గురువారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, గ్రామ ప్రత్యేకాధికారి ముత్యాల నాగరాజు, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చంచల శ్రీనివాస్, నాయకులు యాదయ్య, వెంకట్ రెడ్డి, గంధం ఆంజనేయులు, రాజు, మల్లేశం, శంకర్, సాయి పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీపై హర్షం

యాదగిరిగుట్ట రూరల్: రేషన్‌కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని మహబూబ్‌పేట గ్రామంలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గాజుల రవికుమార్, ఆరె రమేష్, సోకం ఉపేందర్, గాజుల రఘుపతి, పల్లెపాటి ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, మారబోయిన రాములు, మల్లయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళులు


వలిగొండ : దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో దొడ్డి కొమురయ్య జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ర్యాకల శ్రీనివాస్, గంజి సందీప్, పండుగ కిరణ్, బాలరాజు, సోమని బాలయ్య, ర్యాకల నరసింహ, బిట్కూరి మహేష్, రాజు, హేమత్ ఉన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భీమానాయక్, కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, చిట్టెడి జనార్దన్‌రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, నూతి రమేష్, కుంభం విద్యాసాగర్‌రెడ్డి, వెంకటపాపిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గుజ్జుల లక్ష్మారెడ్డి, బోళ్ల శ్రీనివాస్, పలుసం సతీష్, గరిసె రవి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని కురమ సంఘాలు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఎగ్గిడి శ్రీశైలం, పత్తి వెంకటేష్, నర్సింహులు, సంపత్, మల్లెల శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం దొడ్డి కొమురయ్య జయంని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె. రాములు నాయక్, సూపరింటెండెంట్ లోకేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ పద్మావతి పాల్గొన్నారు.

రాజాపేట : రైతాంగ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని మండల కేంద్రంలో మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు వస్పరి సుధాకర్, నాయకులు రేగు సిద్ధులు, గవ్వల సిద్దేశ్వర్, ఎమ్మ శ్రీను, రేగు శ్రీశైలం, కాకల్ల ఉపేందర్, కాకల్ల నవీన్, కోరే వెంకటేష్, వస్పరి సిద్ధులు, చిగుళ్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం దొడ్డి కొమురయ్య జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జయమ్మ, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్, రాజు పాల్గొన్నారు.

రామన్నపేట : తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని గురువారం కొమురయ్య విగ్రహ ఏర్పాటు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సి.లాల్‌బహదూర్, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, మిర్యాల మల్లేశం, వనం చంద్రశేఖర్, మొటె లక్ష్మన్, గొరిగె నర్సింహ, బీరప్ప, అంజయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను మండల కేంద్రంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో నర్రి వెంకన్న, మంగ మల్లేష్, కోడూరి అశోక్, పర్వతాలు, వెంకటేశం, నర్సింహ, అంజయ్య, నర్సింహ పాల్గొన్నారు.

స్థానిక కార్మికులకు అవకాశం కల్పించాలి

భువనగిరిటౌన్ : ప్రభుత్వం త్వరలో నిర్మించబోయే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానికంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకే అవకాశం కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం భువనగిరి మండల 2వ మహాసభ దాసరి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలదారులుగా ఎండీ ఇమ్రాన్, గానబోయిన వెంకటేష్, సామల శోభన్‌బాబు, గౌరవ అధ్యక్షుడిగా దాసరి లక్ష్మయ్య, అధ్యక్షుడిగా తోటకూరి రమేష్, ప్రధాన కార్యదర్శి కస్తూరి నర్సింహ, కోశాధికారి తుమ్మల సత్యనారాయణ, సభ్యులుగా కాషపాక హరిబాబు, బూర్గుల ఉప్పాలయ్య ఎన్నికయ్యారు. సభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి ఏశాల అశోక్, గనబోయిన వెంకటేష్, సామల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

భువనగిరిటౌన్ : మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎంఎస్ఎంఈ రాష్ట్ర కో ఆర్డినేటర్ వరలక్ష్మి అన్నారు. ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో పట్టణంలోని న్యూ రాంనగర్ కాలనీలో ఉచిత జ్యూట్ బ్యాగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు గురువారం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, మాజీ కౌన్సిలర్ బొర్రా రాకేష్, రత్నాపురం బలరాం, సల్ల రేణుక, గొంగటి పరమేశ్వరి పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

గుండాల : మండలంలోని మరిపడిగ గ్రామంలోని సర్వే నంబర్ 321, 322లో ఉన్న తమ సొంత భూమిని అదే గ్రామానికి చెందిన దుడుక శ్రీనివాస్, దుడుక ఉప్పలయ్య అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన ఇందిరాల పోశమ, కుటుంబ సభ్యులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా చేపట్టారు. ధర్నా చేసిన వారిలో పాలడుగు యాదమ్మ, సీహెచ్.మల్లమ్మ, యాదయ్య, భాస్కర్, భిక్షమయ్య, సుశీల, జయ, నర్సయ్య, అంజయ్య ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని తక్షశిల పాఠశాలలో 1995– 2004సంవత్సరంలో ఒకటో తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు గురువారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకొని నాటి పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు సంగమేశ్వర్, బాలరాజు, పోతగల్ల దానయ్యకు శాలువా కప్పి, మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవీందర్‌రెడ్డి, వెంకటేశ్, మహేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, అశ్రిత, స్వర్ణ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగుల నియంత్రణలో విఫలం

భువనగిరిటౌన్ : డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగుల నియంత్రణలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో డీవైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 14 నుంచి 20 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేష్, జిల్లా కమిటీ సభ్యులు బండారు శ్రవణ్, మహేష్, శానకొండ రాము, దొంతగాని అమరేందర్, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

యాదగిరిగుట్ట రూరల్: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ అన్నారు. గురువారం మండలంలోని వంగపల్లి, పెద్దకందుకూరు, బాహుపేట గ్రామాలతో పాటు ఆలేరు బైపాస్‌లో ప్రమాదాల స్పాట్‌లను గుర్తించారు. హైదరాబాద్–వరంగల్ ప్రధాన జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణ సీఐ మేకల రమేష్, రూరల్ సీఐ కొండల్‌రావు, సాయి కృష్ణ, ఆలేరు ఎస్సై రజనీకర్, రోడ్ సేఫ్టీ అథారిటీ రాచకొండ సిబ్బంది సమ్మయ్య, సంతోష్ పాల్గొన్నారు.

నిరాహార దీక్షను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : మండలంలోని నందనం నీరా ప్రాజెక్టును ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న చేపట్టనున్న గీతకార్మికుల సామూహిక నిరాహార దీక్షను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాచీరు కృష్ణయ్య కోరారు. గురువారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో రంగాకొండల్ అధ్యక్షతన ఆ సంఘం మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరా ప్రాజెక్టుని ప్రారంభించి జిల్లాలోని గీతా కార్మికులకు పని కల్పించాలన్నారు. కార్యక్రమంలో నేలపట్ల రాజు, అంతటి దానయ్య మచ్చ భాస్కర్, నేలపట్ల భిక్షపతి, కమ్మగాని అంజయ్య ,బోయిని నరసింహ, సుర్వి కృష్ణ, వద్ది బాలరాజు, మెరుగు స్వామి, వెంకటేష్, మచ్చ శ్రీనివాస్, అంజయ్య పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

మోత్కూరు : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మొద్దని శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు జంగ శివ, జిట్ట సాయికుమార్, గనగాని రాజేష్, పబ్బు ప్రవీణ్, దాసరి నరేష్, దాసరి నవీన్‌కుమార్, చేతరాశి వెంకన్న, కూరెళ్ల రమేష్, ఎ.అశోక్, అన్నందాసు విద్యాసాగర్, బందెల శ్రీను పాల్గొన్నారు. కార్యక్రమానికి మద్దతుగా బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు జంగ శ్రీను, మర్రి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో బీజేవైఎం ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని నిలిపివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, గంజి బస్వలింగం, బస్వయ్య, కేసారం కృష్ణారెడ్డి, లింగస్వామి, ఎర్రవోలు స్వామి, దోర్నాల సతీష్, నరేందర్, ముటపురం రవి, భారత బాలరాజు పాల్గొన్నారు.

గుండాల : హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. అనంతరం ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మచ్చ దివాకర్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, విష్ణు, నాగిరెడ్డి, సురేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

దివీస్ సేవలు అభినందనీయం

వలిగొండ : గ్రామాల అభివృద్ధికి దివీస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గోకారంలో దివీస్ పరిశ్రమ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్, మాజీ సర్పంచ్‌లు గుండు దానయ్య, పాండు, నరేష్ , దివీస్ ప్రతినిధి సాయికృష్ణ పాల్గొన్నారు.

రేషన్ దుకాణం తనిఖీ

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల గ్రామంలోని రేషన్ దుకాణాన్ని గురువారం తహసీల్దార్ లావణ్య పరిశీలించారు. రేషన్ దుకాణంలోని సన్న బియ్యం స్టాక్‌ను పరిశీలించారు. అనంతరం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆమె వెంట ఆర్ఐ వై. మల్లిఖార్జునరావు, డీలర్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

అకాల వర్షం.. ఆగమాగం


భువనగిరిటౌన్: వరంగల్ - హైదరాబాద్ జాతీయ రహదారిపై కూలిన చెట్టు


భూదాన్‌పోచంపల్లి : జలాల్‌పురం చెరువు కట్టపై పడిపోయిన బారికేడ్లు


వలిగొండ : టేకులసోమారంలో పిడుగు పాటుకు మృతిచెందిన పాడి గేదె


సంస్థాన్ నారాయణపురంలో నేలరాలిన మామిడికాయలు

సంక్షిప్త సమాచారం

సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారం చేయడం తగదు

సంస్థాన్ నారాయణపురం: ప్రభుత్వ సంక్షేమ పథకాలపై బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ అక్బర్ అలీ, కొన్‌రెడ్డి నర్సింహ, కుక్కల నర్సింహ, ఘనం అంజయ్య, రత్తుపల్లి యాదయ్య, ఉప్పల నాగరాజు, నవీన్, శంకరయ్య, కృష్ణ, అంజయ్య, మల్లేష్, కృష్ణ, గోపాల్, నర్సింహ, బన్నీ, మాధవులు, కిరణ్, గణేష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

మోటకొండూర్: సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని ఎస్ఐ నాగుల ఉపేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జాన్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

భూమి ఇప్పించాలని వినతి

వలిగొండ : తన భర్తకు చెందిన 11ఎకరాల భూమిని తనకు ఇప్పించాలని కోరుతూ మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన కాట తెరాజమ్మ గురువారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేసింది. తమ బాగోగులు చూసుకుంటానని నమ్మబలికి తన అల్లుడు పసల చిన్నప్ప 11 ఎకరాల భూమిని గిఫ్ట్ డీడ్ చేయించుకున్నాడని తెలిపింది. ఇప్పుడు తనను పట్టించుకోకుండా మోసం చేస్తూ వేరే వారికి భూమిని అమ్మడానికి ప్రయత్నిస్తున్నాడని వాపోయింది.

హామీలు అమలు చేయాలి

చౌటుప్పల్ రూరల్ : ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చినుకుని మల్లేష్ అన్నారు. చౌటుప్పల్ మండలం, మందోళ్ల గూడెం, తూర్పుగూడెం, సింగరాయ చెరువు గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోయ ఇందిరా సంజీవ, భాస్కర్, కాయితి ముత్యాలు, వెంకట్ రెడ్డి, అంజిరెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలోని సర్వే నంబర్ 8లో గల ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, కనకయ్య, ప్రవీణ్, యాట ఉపేందర్, భవాని, సంపత్, పార్వతి, మౌనిక, యాదమ్మ, క్రాంతి, ఉప్పలమ్మ, సరిత, విజయ పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వినతి

మోత్కూరు : పట్టణ కేంద్రంలో నూతనంగా వేసిన సీసీరోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ మచ్చగిరి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, జిల్లా నాయకులు మర్రి అనిల్‌కుమార్, పురుగుల మల్లయ్య, చేతరాశి వెంకన్న, బోడ శ్రీను, మొరిగాల శ్రీను, గుంటి దేవా, బుర్ర వెంకన్న పాల్గొన్నారు.

బీఐఎస్ యాప్‌పై అవగాహన ఉండాలి

భువనగిరిటౌన్ : బీఐఎస్ కేర్ యాప్‌పై వినియోగదారులు అవగాహన పెంచుకోవాలని వినియోగదారుల ప్రతినిధి కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వినియోగదారుల వలంటీర్లు తోట సాయి ప్రణీత్, ఆకోజు విరాట్ తదితరులు పాల్గొన్నారు.